సెప్టెంబర్ 1న ఆలోవి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చే క్యాంపస్ డ్రైవ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల, గాజులరేగ లో సెప్టెంబర్ 1న ఆలోవి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించబడుతుందని. ఇ కంపెనీ సేల్స్, మెడికల్ పరికరాలు సర్వీస్ నకు గాను ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని. ఇ రిక్రూట్మెంట్ డ్రైవ్ కి విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లా ఇంజనీరింగ్ విద్యార్థులు అర్హులని. బి.టెక్ నందు ఇ.ఇ.ఇ & ఇసిఇ, ఎమ్‌బిఏ విద్యార్థులు అర్హులు. వీరికి వేతనం సుమారు 2.5 ఎల్‌పి ఏ అన్నీ కలుపుకొని అని ఆలోవి టెక్నాలజీస్ వారు తెలియజేశారు. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు విజయనగరం, శ్రీకాకుళం, వైజాగ్ జిల్లా లో గల విద్యార్థులందరికీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని పిలుపునిచ్చారు.ఇ అవకాశాన్ని బి.టెక్ (ఇ.ఇ.ఇ, & ఇసిఇ మరియు ఎమ్‌బిఏ) విద్యార్థులు సద్వినియోగం చేసుకోమని అయన ఇ మూడు జిల్లా ల విద్యార్థులు అందరిని హాజరుకమ్మని తెలియజేశారు.

నీడనిచ్చి... వెలుగు మరిచారు!

జామిలోని సబ్‌స్టేషన్ ఏరియా ఇళ్ళ లబ్ధిదారుల ఆవేదన

ఏళ్ళ తరబడి విద్యుత్ కనెక్షన్ల కై పడిగాపులు

లబ్ధిదారులు నిర్మించుకున్న కాలనీ

విశాలాంధ్ర-జామి: వారం తా రోజువారీ కూలీలు.. రోజంతా పనిచేసి సేద దీరేందుకు నీడ లేకపోవ డంతో గ్రామ శివారున సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో గుడెసెలు వేసుకుని జీవించేవారు. గత ఐయిదేళ్ళక్రితం జగన్ మోహనరెడ్డి అధికారం చేపట్టాక వారున్న ప్రదేశంలోనే జగనన్న కాలనీగా ఏర్పాటు చేసి అక్కడ నివాసం ఉంటున్నవారికి ఇళ్ళను మంజూరు చేసారు. దీంతో వారంతా ఆనందం వ్యక్తం చేసారు. కానీ నిర్మాణంలో అనేక ఇబ్బందులు రావడంతో పాటు బిల్లులు త్వరగా కాకపోవడంతో ఆలస్యంగా నిర్మాణాలు చేసుకున్నారు. తీరా నిర్మాణాలు చేశాక విద్యుత్ కనెక్షన్‌లకోసం అధికారులు, నేతలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మండల కేంద్రమైన జామిలోని నెయ్యిలవీది సింహాద్రి అప్పన్న కొవెల వద్ద గతంలో 24మందికి ఇళ్ళ స్థలాలను, ఇళు ్లను కేటాయించారు. వీరంతా ప్రస్తుతం తన ఆర్థిక పరిస్థితిల మేరకు ఇళ్ళను నిర్మించుకున్నారు. అయితే ఇళ్ళకు కరెంటు ఇవ్వాలని కోరితే విద్యుత్ శాఖ అధికారులు మాత్రం మీకు ప్రత్యేక లైన్ వేయాలని, అందుకు డబ్బులు కట్టాలని చెబుతున్నారు. ఇదంతా పంచాయతీ నుంచి చేయాల్సిన పని అని చెబుతున్నారు. మరోవైపు పంచాయతీలో తగిన నిధులు లేకపోవడంతో వీరికి కరెంటు లైన్‌కు డబ్బులు కట్టలేని పరిస్థితిగా చెబుతున్నారు. దీంతో ఎవరిని అడగాలో తెలియక లబ్ధిదారులు అయోమయంలో ఉన్నారు.

కరెంటు లేక కష్టాలు..

ఇళ్ళకు కరెంటు కనెక్షన్ లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరిలో చాలామంది ఐస్ బళ్ళను నడుపుకుంటున్నారు. ఈబళ్ళకు కరెంటు చార్జింగ్ పెట్టాల్సి ఉండడంతో తెలిసిన వారిని బతిమిలాడుకుని చార్జింగ్

తమ కష్టాలను చెబుతున్న లబ్ధిదారులు

పెట్టుకుంటున్నారు. ఇక రాత్రయితే చాలా పక్కనే ఉన్న గోస్తనీనదినుంచి విషపురుగులు ఇళ్ళల్లోకి వస్తున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ళ తరబడి కరెంటు లేకుండా గడుపుతున్నామని, మాయందు పాలకులు, అధికారులు దయ ఉంచి విద్యుత్ మీటర్లు వేయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

పంచాయతీ నుంచి చలానా కట్టాలి.. : జ్యోతీశ్వరరావు, విద్యుత్ శాఖ ఎఇ

కాలనీకి ప్రత్యేకంగా లైన్ వేయాలి. అందుకు పంచాయతీనుంచి నగదును చలానాగా కట్టాలి. ఈవిషయాన్ని పంచాయితీకి, ఇటు లబ్ధిదారులకు సైతం తెలియజేసాం. మానుంచి ఎటువంటి ఆలస్యం చేయకుండా లైన్ వేస్తాం.

సర్వసభ్య సమావేశంలో పెడతాను : ప్రసాద్, పంచాయతీ ఇవో, జామి

నేను పంచాయితీకి కొత్తగా వచ్చాను. ఈవిషయం నాకు తెలియదు. వచ్చే నెలలో పంచాయతీ పాలక వర్గం సమావేశం ఉంది. ఈసమస్యను చర్చలో పెడతాను. పాలకవర్గం అనుమతి ఇస్తే తగిన విదంగా చర్యలు చేపడతాం.

ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన పెంచాలి

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం/కంటోన్మెంట్: జిల్లాలో ప్రకృతి వ్యవసాయం సాగు పెంచడానికి రైతులలో అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులు కాకుండా కొత్త గ్రామాల్లో సర్వే చేసి కొత్త రైతులను గుర్తించి , వచ్చే రబీ నుండి సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రకృతి వ్యవసాయం పై వ్యవసాయ, అనుబంధ శాఖలతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి లో 3 రోజుల పాటు సమావేశాలు ఏర్పాటు చేయాలని,తదుపరి గ్రామస్థాయిలో ప్రచార కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో పాటు, మండల స్థాయి ప్రత్యేకాధికారులను, డ్వాక్రా మహిళలు, రైతులు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలన్ని తెలిపారు. రాలీలను నిర్వహించాలని, ఎక్సిబిషన్ ప్రదర్శనలను నిర్వహించి ప్రకృతి వ్యవసాయం వలన కలిగే లాభాలను రైతులకు వివరించాలని తెలిపారు.అదే విధంగా రైతుల నుండి సలహాలను, సూచనలను కూడా తీసుకోవాలని, ప్రజాభిప్రాయ సేకరణ చేయాలనీ వీటన్నిటిని నమోదు చేసి డాక్యుమెంటరీ ని తయారు చేసి ప్రభుత్వానికి వంపాలని సూచించారు. అవగాహనా కార్యక్రమాల తర్వాత ప్రకృతి వ్యవసాయం సాగుకు ముందుకు వచ్చిన వారి జాబితాను తీసుకొని, అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.జిల్లాలో గుర్తించిన 290 క్లస్టర్ల లో బేసిక్ సర్వే వెంటనే ప్రారంభించాలని, సర్వే అనంతరం సెప్టెంబర్ నెలాఖరు లోగా రైతుల నమోదు పూర్తి కావాలని, ఈ రబీ సీజన్ నాటికి రైతులను సిద్ధం చేయాలనీ సూచించారు. జిల్లాలో 60 వేల ఎకరాల్లో సాగు లో నున్న ప్రకృతి వ్యవసాయం లో పంటల వారీగా వివరాలను సమర్పించాలని డి.పి.ఎం కు సూచించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో పాడి పశువుల వివరాలను సేకరించి జాబితాను అందజేయాలని కలెక్టర్ జే. డి కి సూచించారు. మత్స్య శాఖ ద్వారా ఫారం పాండ్స్ లో ఫిషింగ్ కల్చర్ చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశం లో జేసి. సేతు. మాధవన్, జిల్లా వ్యవసా య అధికారి తారక రామారావు, ప్రకృతి వ్యవసాయం డి.పి.ఎం ఆనంద రావు, డి.ఆర్.డి.ఏ పి.డి శ్రీనివాస రావు,మత్స్య శాఖ డి డి విజయ్ కృష్ణ, వ్యవసాయ శాఖ ఏ.డిలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రకృతి వ్యవసాయ పంట లలో పురుగులు, తెగుళ్ల యాజమాన్య దీపిక,సంక్షిప్త మార్గదర్శిని,9 సార్వత్రిక సూత్రాలు అనే పుస్తకాలను ఆవిష్కరించారు.

నీట మునిగిన వరి పొలాలు

ఆవేదన చెందుతున్న రైతులు



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేట గ్రామం రెవిన్యూ లో నాయుడు చెరువు గర్భంపై ఉన్న వరి పొలాల్లో నీటి ముంపునకు మునిగిపో యాయి. గత రెండు రోజులు కురిసిన తుఫాను వర్షాల కారణంగా చెరువులో అధిక నీరు చేరడంతో చెరువు గర్భంపై ఉన్న రైతుల వరి పొలాలు సుమారు నాలుగు ఎకరాలకుపైగా,మునిగిపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి వృధా కావడంతో పాటు మునిగిన వరి ఉడుపులు కుళ్ళిపోయి వరి పెరిగే అవకాశం లేకుండా పోయిందని రైతులు జొన్నపల్లి రమణ,తోకల దుర్గాలమ్మ,ఏడువాకు సన్యాసిరావు తదితరులు ఆందోళన చెందుతున్నారు. ఇలా జరగడం రెండోసారి వరి నాట్లు వేసిన తర్వాత ఇదివరకే చెరువు ముంపుకు గురై కాస్త ఉబాలలు పాడైనప్పటికీ ముంపు తగ్గిన తర్వాత మరల వరి నాట్లు తేరుకొని వరి నాట్లు పెరుగుతున్న సమయంలో మరల రెండు రోజులగా కురిసిన వర్షం కారణంగా చెరువు ముంపుకు గురై పూర్తిగా కుళ్ళిపోయి నష్టపోతున్నామని వాపోతున్నారు.ఈ విషయమై వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

సముద్రాల గురుప్రసాద్ కు తెలుగు కీర్తి పురస్కారం

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్: గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవం సందర్భంగా హైదరా బాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ తెలుగు సాంస్కృతిక వైభవ ఉత్సవంలో విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత సాహితీవేత్త సముద్రాల గురుప్రసాద్ కు తెలుగు కీర్తి పురస్కారాన్ని హర్యానా పూర్వ రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రదానం చేశారు. పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్, పుడమి సాహితీ వేదిక నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు గిడుగు కాంతి కృష్ణజ్యోతి ప్రజ్వలం చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, గిడుగు రామ్మూర్తి మనుమడు గిడుగు వెంకట రామకృష్ణారావు, భక్త రామదాసు పదవతరం వారసులు కంచెర్ల శ్రీనివాసరావు, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా మూడవ తరం వారసులు డాక్టర్ బి.ఆర్ సుశీల్ కుమార్, ప్రముఖ కవయిత్రి మొల్ల ఎనిమిదవతరం వారసులు డాక్టర్ శివ శంకరయ్య, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ శ్రీనివాస్ వాసుదేవ్, డాక్టర్ అద్దంకి రాజా, డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలి...

మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఎన్నికల హామీల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలం చెందారని రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా శు క్రవారం పురపాలక సంఘం పరిధిలో గల 28వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు , పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేని ఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ కూటమి ప్రభుత్వం చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు కౌన్సిలర్ పాలవలస ఉమశంకర్, మాజీ బుడ చైర్మన్ ఇంటి గోపాలరావు, బొబ్బిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బేతనపల్లి శంకర్రావు, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర -నెల్లిమర్ల(విజయనగరం): స్థానిక ఈవిఎం గోదాములను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తనిఖీ చేశారు. గోదాములకు, గదులకు వేసిన సీళ్లను పరిశీలించారు. సిసి కెమేరాలను పర్యవేక్షించారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిఆర్‌ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ భాస్కరావు, నెల్లిమర్ల తాశిల్దార్ శ్రీకాంత్, డీటీ జగన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి పురస్కారం రావడం సంతోషంగా ఉంది

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పురస్కారం తనకు లభించడం మరువలేని ఆనందాన్నిచ్చిందని విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృ తిక కమిషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఉడా చిల్డ్రన్స్ థియేటర్ లో నిర్వహించిన సభలో ఆయనకు గిడుగు రామ్మూర్తి పురస్కారంతో సత్కార కార్యక్రమం జరిగింది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, పల్లి నల్లనయ్యకు గిడుగు రామ్మూర్తి పురస్కారంతో పాటు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేసి ఉచిత రీతిన సత్కరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత పల్లి నల్లనయ్య మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి పురస్కారం లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. తెలుగు భాషకు గొడుగు పట్టిన గిడుగు రామ్మూర్తి ఆశయ సాధనకు ఎందరో కృషి చేయడం అభినంద నీయమన్నారు. అదే ఒరవడిలో తన వంతు సహ కారంగా గేయ రచనలు చేస్తూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఇది గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున పురస్కార ప్రదానం చేయడం మరువలేనిదని అన్నారు. ప్రతి ఇంట తెలుగు పరిఢవిల్లాలని, ప్రాచీన భాషకు ప్రాకృతకమైన విఖ్యాతి లభించాలని మనసారా ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పల్లి నల్లనయ్య ఇప్పటివరకు చేసిన గేయ రచనలపై పలువురు ప్రశంసలు కురిపించారు.

బాలాజీ కళాశాల లో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-జామి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో భీమసింగి లోని శ్రీ బాలాజీ జూనియర్ & డిగ్రీ కాలేజీలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వెంకటరావు ముందుగా మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాకి 633 మంది అభ్యర్థులు హాజరుకాగా వీరిలో పలు కంపెనీలకు 237 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మరొక 46 మంది తదుపరి రౌండ్ కు ఎంపిక కావడం జరిగింది. ఈ జాబు మేళా కు 18 బహుళ జాతి కంపనీలు పాలొన్నాయి. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ. 10,000నుండి 35,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ సూర్యారావు, కళాశాల డైరెక్టర్ వెంకటరావు , జిల్లా నైపుణ్యభివృద్ధి, ప్లేస్మెంట్ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకై భవనాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర -నెల్లిమర్ల(విజయనగరం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం స్థానిక ఈవిఎం గోదాముల వద్దనున్న పలు ప్రభుత్వ భవనాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పరిశీలించారు. డిగ్రీ కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి మేరకు ఇక్కడి పాత డ్వామా కార్యాలయ భవనాన్ని, ప్రక్కనే ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు భవనాన్ని, పరిసర ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి వసతులు, గదులు, రవాణా ఇతర సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ తనిఖీల్లో డిఆర్‌ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, నెల్లిమర్ల తాశిల్దార్ శ్రీకాంత్, ఇతర అధికారులు, కళాశాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ ధర్మకర్తగా వాకచర్ల దుర్గాప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-రాజాం: రాజాంలో వెలిసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయానికి వాకచర్ల దుర్గాప్రసాద్ తండ్రి చిన్న రామారావు అమ్మవారి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఫౌండేషన్ ఫ్యామిలీ నెంబరుగా రాష్ట్ర ప్రభుత్వ ఎండోమెంట్ శాఖ నుండి నియామకం జరిగింది. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆలయ అనువంశిక ధర్మకర్తల వాకచర్ల కుటుంబ సభ్యుల సమక్షంలో ఈవో బీ.వీ.మాధవరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేమకోటి సూర్యనారాయణ శర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్తగా వాకచర్ల దుర్గాప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. మీడియాతో దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని, ఈ నియామకం తనపై మరింత బాధ్యతను పెంచిందని, తనను నియమించిన అధికారులకు, అలాగే నియామకానికి సహకరించిన వాకచర్ల కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనువంశిక ధర్మకర్తగా నియమితులైన దుర్గాప్రసాద్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకచర్ల రాజా, పైడిరాజు, మల్లేశ్వరరావు (తాతీయలు), సలాది తులసీదాసు, వెంపల లక్ష్మణరావు, గంది గోపి,వాకచర్ల కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జేఎన్‌టియు లో జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్ : జెఎన్ టి యుజివి లో జాతీయ క్రీడా దినోత్సవం-2025 సందర్భంగా ప్రతిజ్ఞ కార క్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక బలము మరియు క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా. డి. రాజ్యలక్ష్మి, రిజిస్టర్ ప్రొఫెసర్ డా. జి. జయ సుమ, ప్రిన్సిపల్ డా. ఆర్. రాజేశ్వరరావు, డా. జి. అప్పల నాయుడు, క్రీడల సమన్వయకర్త, బోధన అబోధన సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు. భారత హాకీ విజర్డ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతా కలిసి జాతీయ క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞచేసి, ప్రతిరోజూ క్రీడలు, శారీరక వ్యాయా మంలో పాల్గొని ఆరోగ్యంగా, మానసికంగా బలంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని. అలాగే ఒలింపిక్ విలువలైన ఉన్నతతనం, గౌరవం మరియు స్నేహం ను ప్రతి క్రీడలో పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు.వీసీ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంత ముఖ్యమో వివరించారు. రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ కూడా విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచు కోవాలనిప్రోత్సహించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని తమ జీవితంలో కొనసాగించేందుకు సంకల్పబద్ధంగా నిలిచారు.

పాఠశాలల్లో తెలుగు నిర్లక్ష్యం

విశాలాంధ్ర-భోగాపురం: తెలుగు భాషను బ్రతికించకుండా తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు జి. త్రినాద్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్నిరాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిఘటిస్తూ వినూత్న ఆందోళన చేపట్టారు. తెలుగు తల్లి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా త్రినాధ్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలస్థాయిలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించక పోవడం దారుణమన్నారు. తెలుగు పండితుల పదోన్నతులుపై హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం బాధాకరమని, అప్ పాఠశాలల్లో తెలుగు పండితుల పోస్టులు ఇవ్వకపోవడం వల్ల తెలుగు మాధ్యమానికి తీవ్ర నష్టం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితుల్లో మాతృభాష దినోత్సవం జరుపుకోవడం వ్యర్థమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొంప శ్రీను, నాయుడు, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్ రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం రైల్వే స్టేషన్ కు కూత వేటు దూరంలో గూడ్స్ వ్యాగన్ పట్టాలు తప్పడంతో రైళ్లు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆర్జివెన్ నుండి కాకినాడ పోర్టుకు రైస్ లోడ్ తో వెళ్తున్న కేఎన్జికే గూడ్స్ వ్యాగన్ విజయనగరం రైల్వే స్టేషన్ కు వంద మీటర్ల దూరంలో సంతకాల వంతెన వద్ద శుక్రవారం తెల్లవారుజామున పట్టాలు తప్పింది.ఈ సంఘటనతో అప్రమత్తమైన రైల్వే అధికారులు ప్రమాద స్థలానికి చేరుకొని ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలను పరిశీలించారు. అనంతరం రైళ్ల రాకపోకలకు లైన్ క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టారు. రైల్వే డిఆర్ఎం,డీఎంఈ,డివైఈ, డీఎస్ఓ అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని, ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలను అందజేశారు.ఈ ప్రమాదం కారణంగా రాయపూర్, భువనేశ్వర్ నుంచి వచ్చే రైళ్ళను నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే విశాఖ నుండి రాయపూర్, భువనేశ్వర్ వైపుగా వెళ్లే రైళ్లను మాత్రం యధావిధిగా కొనసాగించారు. రైల్వే ప్రమాదం జరిగిన స్థలం నుంచి భోగిలను తొలగించి, మరమ్మతు పనులు చేసిన తర్వాత రైల్వే అధికారులు రైళ్ల రాకపోకలకు లైన్ క్లియర్ చేసేందుకు ముందుగా గూడ్స్ వ్యాగన్లను ఆ లైన్ గుండా వదిలి ఫిట్నెస్ ను పరీక్షించారు.ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో రాయపూర్,భువనేశ్వర్ నుంచి విశాఖ వైపు వెళ్లే ప్రయాణికులు రైళ్ళను శుక్రవారం సాయంత్రానికి యధావిధిగా కొనసాగించారు. అయితే రైలు ప్రమాదం అనగానే ఉలిక్కిపడ్డ పట్టణవాసు లంతా గూడ్స్ అని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ములగాంలో స్మార్ట్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి: కూటమి ప్రభు త్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను శుక్రవారం నాడు చీపురుపల్లి మండలం గొల్లల ములగాం గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కళా వెంకట రావు ఆదేశాలు మేరకు రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు సూచనలతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లలములగాం తెలుగుదేశం ప్రెసిడెంట్ గడే సన్యాసప్పల నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గంట్యాడ సత్యనారాయణ ,గడే సత్యనారాయణ,కలిశెట్టి రామునాయుడు గడే అప్పలనాయుడు ,గొర్లె బోగియ్య, పిసిని సత్యనారాయణ,గడే రమేష్ గుణుపూరు కాంతారావు, గుణుపూరు ఆదినారాయణ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమర్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: పట్టణంలో ధర్మపురి రోడ్డు వద్ద గల అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్ర వారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు పాఠశాల డైరెక్టర్ వి.ఇందుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గిడుగు రామ మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుభాష గొప్పదని దాన్ని మనం ఎన్నడూ మరవ కూడదన్నారు. మనం ఎక్కడికి వెళ్లినా తెలుగు భాష యొక్క విశిష్టతను తెలపాలన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారికి ప్రతి అంశం గొప్పతనం తెలుస్తుందన్నారు. పాఠశాలలో అతి తక్కువ ఫీజులతో ఉత్తమ విద్య తో పాటు ఇటువంటి కార్యక్రమాలను పాఠశాలలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ టి రాంబాబు, వైస్ ప్రిన్సిపల్ ఏ శారద తదితరులు పాల్గొన్నారు .విద్యార్థులు వివిధ వివిధ వేషధారణలతో అందరిని అలరించారు

గూడ్స్ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర -బొండపల్లి: గూడ్స్ ఢీ కొని వ్యక్తి మృతి సంఘటన బొండపల్లి మండలం లో చోటు చేసుకుంది. బొబ్బిలి జి.ఆర్.పి అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ బి.ఈశ్వరరావు అందించిన వివరాల ప్రకారం బోడసింగిపేట, కనిమెరక పంచాయితీ పరిధిలో గల రైల్వేట్రాక్ పై ధత్తిరాజేరు మండలం విద్యావాసి గ్రామానికి చెందిచిన టోంపలి శంకర్రావు(28) అనే వ్యక్తి భాహిర్భూమి అనంతరం పట్టాలు దాటే క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అన్నారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

పాము కాటుతో మహిళ మృతి



విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలం దిగువ కొండపర్తి గ్రామంలో నిన్న ఎర్రబోయిన కొత్తమ్మ భర్త లేట్ పోలయ్య(40) అనే ఈమె పాము కాటు వేయడంతో గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో తన నివసిస్తున్న పూరిగుడిసెలోనే మరణించడం జరిగింది. దీనిపై స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం ఎస్.కోట ప్రభుత్వాసుపత్రిలో శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేయడమైంది.

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-విజయనగరంఫోర్ట్: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేర శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోమని అధికారులకు సూచించారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
శనివారం 30, ఆగస్టు 2025

సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి మాట నిలబెట్టుకున్న ఎంపీపీ

హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ కాలనీ మహిళలు

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడలో బీసీ కాలనీలో గల లోతట్టు ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి బీసీ కాలనీ మహిళలకు ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్) ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు వేపాడ నూకాలమ్మ గుడి ఎదురుగా బీసీ కాలనీకి వెళ్లే రహదారిలో ఆర్ఎంబి రోడ్డుకు ఆనుకొని ఎలిశెట్టి సత్యవతి ఇంటి నుండి నిరుజోగి దేముడు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మించకుండా వదిలేయడంతో లోతట్టు ప్రాంతం కావడంతో నీరు నిల్వ ఉండిపోవడంతో కాలనీవాసులు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతుండేవారు. దీంతో కాలనీ మహిళలు మండల పరిషత్ కార్యాలనకు వెళ్లి ఎంపీపీ దొగ్గ సత్యవంతుడికి విన్నవించుకోగా స్పందించిన ఎంపీపీ సత్యవంతుడు తన మండల పరిషత్ నిధుల నుండి రూ.50వేలు మంజూరు చేయడంతో గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నిరుజోగి శ్రీనివాస రావు ఆ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.దీంతో బీసీ కాలనీ వాసులకు అవస్థలు తప్పాయని మహిళలు ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వినాయక మండపాల వద్ద విద్యుత్ భద్రతా జాగ్రత్తలు తప్పనిసరి

ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం లక్ష్మణరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వినాయక చవితి మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు విజయనగరం సర్కిల్ ఎస్ఈ ఎం. లక్ష్మణరావు తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఆదేశాల మేరకు ప్రజలకు, భక్తులకు, మండప నిర్వాహకులకు విద్యుత్ భద్రతా సూచనలు అందజేస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ పేర్కొన్న సూచనలను పాటించి గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, ఆనందకరంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు :

అధికారిక కనెక్షన్లు: మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరా కోసం అధికారిక కనెక్షన్లు మాత్రమే తీసుకోవాలని, అనధికారిక కనెక్షన్లు లేదా విద్యుత్ దొంగతనం ప్రమాదకరం, చట్ట విరుద్ధమన్నారు. లైసెన్స్ ఉన్న ఎలక్ట్రీషియన్లు: విద్యుత్ పనులు లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్లు లేదా నిపుణుల ద్వారా మాత్రమే చేయించాలన్నారు. ఫ్యూజ్ & సేఫ్టీ పరికరాలు: తగిన సామర్థ్యం ఉన్న ఫ్యూజ్ వాడాలని. ఓవర్ లోడ్ అయ్యేంత ఎక్కువ పరికరాలు ఒకే లైన్లో పెట్టకూడదన్నారు. ఎల్ డిస్ట్రిబ్యూషన్ బోర్డు డి బి బోర్డు పెట్టి, అందులో ఎంసిబి /ఈఎల్‌సిబి తప్పనిసరిగా అమర్చాలని. వాటర్‌ప్రూఫ్ ఉండాలన్నారు. వైరింగ్ & ఇన్సులేషన్:ఐ ఎస్ఐ ప్రమాణాలు ఉన్న వైర్లు మాత్రమే వాడాలని. తెగిన వైర్లు, నడలిన జాయింట్లు చేయరాదన్నారు. అన్ని వైర్లు సరిగ్గా ఇన్సులేషన్ టేప్ తో కవర్ చేయాలన్నారు. సరైన ఎర్తింగ్: ప్రతి మండపానికి ప్రత్యేక ఎర్తింగ్ ఉండాలని. విద్యుత్ పరికరాలకు సరైన ఎర్తింగ్ ఉండేలా చూడాలని. మల్టీ-ప్లగ్ ఓవర్ లోడింగ్ ను నివారించాలి. ఎర్తింగ్ రాడ్ తడి నేలలో సరిగ్గా పాతాలన్నారు. సురక్షిత దూరం: విద్యుత్ లైన్లకు, ట్రాన్స్ ఫార్మర్లకు కనీస దూరంలో మండపాలు ఏర్పాటు చేయాలి. బహిరంగ కేబుల్స్ లేదా విద్యుత్ లైన్ల నుండి సురక్షిత దూరంలో ఉండేలా చూసుకోవాలన్నారు. లైటింగ్ & డెకరేషన్: ఎల్ ఈ డి లైట్లు వాడాలని (తక్కువ వేడి, తక్కువ కరెంట్ వినియోగం). పాత బల్బులు వాడరాదు. లైట్లు, సీరియల్ సెట్ వైర్లు గోడలకు, లోహ వస్తువులకు నేరుగా తగలకుండా చేసుకోవాలన్నారు.పిల్లల భద్రత: పిల్లలను మీటర్లు, వైర్ల దగ్గరకి అనుమతించవద్దు. మండపాల్లో ఫ్యాన్లు, లైట్లు వాడేటప్పుడు ఓవర్ లోడ్ చేయకూడదన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్త: గణేష్ విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ లైన్ల కు తగలకుండా జాగ్రత్త వహించాలన్నారు. అత్యవసర నంబరు: ఏపీఈపిడిసిఎల్ హెల్ప్ లైన్ నంబర్ 1912 కి అత్యవసర సమయాల్లో సంప్రదించాలని కోరారు.

తెలుగు భాషను కాపాడుకుందాం : కారుణ్య ఫౌండేషన్ ఛైర్మన్ జెసి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి: మన భాష, అమ్మభాష తెలుగుభాషను ఆపాడుకుందాం అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని కారుణ్య ఫౌండేషన్ ఛైర్మన్ జె సి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలుగు భాష దినోత్సవాన్ని వ్యావహారిక భాషా దినోత్సవంగా గిడుగు రామమూర్తి కి నివాళులు అర్పిస్తూ స్థానిక కళాభారతి వద్దనున్న తెలుగు తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ భాష ,ఆభాష మాట్లాడేవారికి, ఆ జాతిప్రజలకు ఆత్మ వంటి దన్నారు. భాష మనుగడ కోల్పోతే ఆ జాతి మనుగడ కోల్పోతుందన్నారు. తెలుగు భాషను పరిరక్షించు కుంటూ బ్రతికించుకోవలసిన అవసరం ఉందన్నారు. ట్రిబుల్ ఎస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బొంతు శ్రీ రాములు మాట్లాడుతూ మాతృభాష ద్వారా మాత్రమే మానవుడు వికాసం చెందుతారన్నారు. నేటి విద్యాబోధనలో తెలుగు భాషకు స్వల్ప ప్రాధాన్యత ఉందన్నారు. భాషాభివృద్ధికి ప్రభుత్వాలు కృషిచేయాలన్నారు. మాతృభాషలో విద్యానభ్యసించిన వారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యత నివ్వాలన్నారు. విద్యార్థులకు భాషను అందివ్వటంలో స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు భాషాభి మానులు ,రచయితలు నిరంతరం కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా వ్యావహారిక భాషా పితమహులుగా ఖ్యాతి గడించిన గిడుగు రామ్మూర్తి చిత్ర పటాలను ప్రదర్శించారు.కార్యక్రమంలో కారుణ్య కార్యదర్శి, తెనుగు బోధనా ఉపాధ్యాయులు సి హెచ్ జ్ ప్రవీణ్ కుమార్ ,చిన్నారావు, సామాజిక కార్యకర్తలు అప్పల నాయుడు, సోమేశ్వర రావు ,ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నీటి పన్ను చెల్లించక పోతే కనక్షన్ కట్

సహాయ కమిషనర్ కిల్లాన

విశాలాంధ్ర-విజయనగరం: నీటి చార్జీలను సకాలంలో చెల్లించని యెడల కులాయి కనెక్షన్లను తొలగించి వేస్తామని విజయ నగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు స్పష్టం చేసారు. పలు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించిన ఆయన చిన్నవీది, సిద్ధాబత్తుల వారి వీధులలో దీర్ఘకాలంగా నీటి చార్జీలు బకాయి పడ్డ కుళాయి కనెక్షన్లను తొలగించి వేశారు. ఈ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో రోజు విడిచి రోజు తాగునీటి పంపిణీ జరుగుతుంది అన్నారు. ఇందుకు అనేక వ్యయ, ప్రయాసలు ఏర్పడుతున్నాయన్నారు. కావున ప్రజలు ఇది గమనించి తక్షణమే నీటి చార్జీలను సకాలంలో చెల్లించాలని అన్నారు. లేని పక్షంలో కులాయి కనెక్షన్ లను తొలగించి వేస్తామన్నారు.

సత్య డిగ్రీ & పీజీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ & పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ విద్యార్థుల కోసం "క్యాంపస్ కంపాస్-నావిగేటింగ్ అవైల బుల్ రీసోర్సెస్ అండ్ ప్లాట్ఫామ్ వర్క్ ఫర్ యూ" అనే శీర్షికతో ప్రత్యేక సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో విశాఖపట్నం నుంచి వచ్చిన ట్రైనర్, జోధ కన్సల్టింగ్ ఆంత్రప్రెన్యూర్ జీవన జ్యోతి వొల్లా విద్యార్థులకు కళాశాలలో లభించే వివిధ వనరులు, వేదికలు గురించి అవగాహన కల్పిస్తూ వాటిని సద్వినియోగం చేసుకునే విధానంపై చక్కటి మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవిసాయి దేవమణి మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను ఉపయోగించుకొని తమ భవిష్యత్తు ప్రగతికి దోహదం చేసుకోవాలని సూచించారు.

సచివాలయం సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో కెల్ల సచివాలయం సిబ్బంది బదిలీపై వెళ్లిన వారికి సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు నెంబర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ద్వారా గత ఐదేళ్ల ప్రజలకు, ప్రభుత్వానికి వారిదిగా నిలిచారని కొనియాడారు. ఎక్కడ పనిచేసిన ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు కార్యక్రమంలో సర్పంచ్ కెల్ల లక్ష్మి, ఉప సర్పంచ్ కొంచాడ ఈశ్వరరావు, వార్డు మెంబర్ కెల్ల సురేష్, అప్పారావు,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

పేదల సంజీవని సీఎం సహాయనిధి: ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం: పేద ప్రజలకు సంజీవనిగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు.రాజాం మార్కెట్ యార్డు వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు.రాజాం మండలం గడ్డిముడిదాం గ్రామానికి చెందిన బొత్స లక్ష్మం(మాజీ సర్పంచ్) కు రూ..50వేల చెక్కును పంపిణీ చేసారు.గడ్డి ముడిదాం గ్రామానికి చెందిన నల్ల శ్రీనుకు రూ..70వేల చెక్కును పంపిణీ చేసారు.రేగిడి ఆమదాలవలస మండలం కోడిశ గ్రామానికి చెందిన గురవాన రామినాయుడుకి రూ.. 40వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చెక్కును పంపిణీ చేసారు. కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు,గురవాణ నారాయణ రావు,సుమల వెంకట మన్మథరావు, కిమిడి అశోక్ కుమార్, ఉషారాణి, ఎగిరెడ్డి శంకర్,క్రాంతి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సీతంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం & తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం & తెలుగు బాషా దినోత్సవంను నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవం, భారత హాకీ క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్ చంద్ గౌరవ సూచకంగా అతని పుట్టిన రోజైన ఆగష్టు 29 న జరుపుకుంటారు. ఈ దినోత్సవం ను భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం వేడుకగాజరుపుకుంటారు. ఈ రోజున ఉత్తమ క్రీడాకారులకు, శిక్షకులకు అవార్డులు ఇచ్చి కళాశాల గౌరవించుకుంటుందని డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు తెలియజేశారు.తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగష్టు 29న తెలుగు కవి , వ్యావహారిక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా జరుపుకుంటారని. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గౌరవించడానికి, భాషను ప్రోత్సహించడానికి, తెలుగు ప్రజలలో భాషా చైతన్యాన్ని పెంపొందించడానికి తెలుగు బాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమానికి విజయనగరం జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ , కస్పా హై స్కూల్ రిటైర్డ్ వ్యాయామ అధ్యాపకులు పి.చిన్నంనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అలాగే తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సత్య డిగ్రీ కళాశాలకు చెందిన తెలుగు అధ్యాపకులు యమ్.వి. కృష్ణమూర్తి, విశాఖ సంస్కృతి పత్రికా సంపాదకులు శిరేల సన్యాసిరావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్.వి.కృష్ణమూర్తి మాట్లాడుతూ వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి గారి జీవిత చరిత్రను, భాషా ఉద్యమానికి ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఇదేవిధంగా శిరేల సన్యాసిరావు మాట్లాడుతూ మనమంతా తెలుగుభాషను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, అలాగే వారి ప్రతిభను వెలికితీయాలని, క్రీడల ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యం మెరుగు పడటమేగాక క్రమశిక్షణతో కూడిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. మన మాతృభాష అని తెలుగును భావితరాలకు అందించాలని ఈ సందర్భంగా కోరారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు ప్రదర్శనలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె. శ్రీలత, కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ జి.మహేశ్వరరావు, శ్రీదేవి, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మాతృభాషా దినోత్సవ, క్రీడా దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం స్థానిక చర్చి సెంటర్ నందుగల చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం & క్రీడా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 29న తెలుగు భాషా పితామహుడు, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా క్రీడాజ్యోతి ధ్యాన్ష చంద్ జయంతి సందర్భంగా తెలుగు మరియు క్రీడ దినోత్సవ సంబరాలు ఒకే రోజున నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అందరూ కూడా తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వస్త్రధారణతో పాటు, తెలుగింటి వంటకాలు ప్రదర్శన, మరియు సాంస్కృతికపరమైన వివిధ కార్యకలాపాలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ కోట మురళీధర్ పాఠశాల అంతటిని ఒక తెలుగింటి పొదరిల్లుగా అలంకరించి పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన ఈ వాతావరణంలో విద్యార్థులందరూ, అచ్చ తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా చూడముచ్చట నైన అచ్చమైన తెలుగు వస్త్రధారణతో రావడం చాలా హర్షనీయమన్నారు. పిల్లలు ఎంత ఎదిగినా మన సంస్కృతి సంప్రదాయాలను ఏనాడు విడవరాదని, ప్రపంచానికే సంస్కారం నేర్పిన గొప్ప సంస్కృతి మన తెలుగు జాతిదని, క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో 42 రకాల తెలుగు వంటకాలు ప్రదర్శించబడడం గొప్ప విషయం. ఇటువంటి మంచి కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులు అందరికీ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ , పాఠశాల డీన్ దుర్గాప్రసాద్ , అసిస్టెంట్ డీన్ పాదాల నాయుడు , సి ఇన్చార్జ్ ప్రసాద్ , విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యేతర సిబ్బంది అందరూ పాల్గొని మన సంస్కృతిని మరొక్కసారి కనుల ముందు సాక్షాత్కరింప చేశారు.ఏజీఎం సురేష్ , రీజనల్ ఇంచార్జ్ శ్రీనివాసరావు , కోఆర్డినేటర్ వెంకట రమణ తెలుగు భాష మరియు క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

చందలూరు జడ్పీ హైస్కూల్లో తెలుగు భాష, క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-లక్కవరపుకోట : మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం తెలుగు భాషా , జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు నగుబండి శివరామకృష్ణ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, తెలుగు ఉపాధ్యాయులు బరిని కాని వెంకటరావు సమక్షంలో తెలుగు భాష పితామహులు గిడుగు రామమూర్తి, క్రీడా మాంత్రికుడు ధ్యానచంద్ చిత్రపటాలకు పూలమాలంకృతం చేసివారి గురించి పిల్లలకు వివరించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు చేసే నృత్యాలను, క్రీడాకారులు

కబడ్డీ ఆటలను, పిరమిడ్స్, ఆసనాలు, నాలుగో తరగతి చదువుతున్న చిన్నారి ఎర్ల జాస్విత హాకీ మాంత్రికుడు జ్ఞానచంద్ర గురించి మాట్లాడిన మాటలు విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆయన తెలిపారు. అనంతరం వ్యాసరచన పద్యాలు పాటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సహాయ ప్రధానోపాధ్యాయులు చిన్ననాయుడు క్యాప్ సెక్రటరీ ఉమామహే శ్వరరావు చేతులమీదుగా బహుమతులు విద్యార్థులకు ప్రధానం చేసామని తెలిపారు.

శ్రీ చైతన్య పాఠశాలలో మాతృభాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అచ్చర చిచ్చర పిడుగు గిడుగు వేంకట రామమూర్తి జయంతి సందర్భంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు రింగ్ రోడ్డు లో గల శ్రీ చైతన్య పాఠశాలలో జరిగాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ప్రాంతీయ సంచాలకులు వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనం తెలుగు భాష యొక్క తీయదనం గురించి వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీధర్ తెలుగు భాష చాలా గొప్పదని దాన్ని మనం మరువకూడదని తెలియజేశారు. ఏ.సి. ఓ. వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుని ఏ ఒక్కరు విడిచిపెట్టరాదని తెలుగులో ఉన్న పదజాలం చాలా గొప్పదని తెలుగులో చాలా చక్కగా మాట్లాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం .విక్రమ్ పాఠశాల డీన్ సూర్యచంద్ర, ఇన్చార్జులు సత్యనారాయణ, హరికృష్ణ, శేషగిరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. వందన సమర్పణతో కార్యక్రమం. ముగిసింది.

ఆదర్శ పాఠశాలలో తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో వైభవంగా తెలుగు భాష దినోత్సవం అలాగే జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా ముందుగా తెలుగు భాష పండితుడు గిడుగు రామ్మూర్తి (పంతులు) చిత్రపటానికి అలాగే ధ్యాన్ చందు చిత్రపటానికి ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు ఉపాధ్యాయులు, ఉపాధ్యా యేతర సిబ్బంది,

పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు పౌరాణిక పాత్రలైన దుర్యోధనుడు, హరిచంద్ర పద్యాలతో అందర్నీ అలరించారు.అలాగే విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలైన రామాయణం, తప్పెటగుళ్ళు,వంటి నృత్య ప్రదర్శన చేసి అందర్నీ ఆకట్టుకున్నారు.అనంతరం విద్యార్థులకు పాటల పోటీ పద్యాల పోటీ వ్యాసరచన పోటీలు పెట్టి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా డామన్ అండ్ దయులో జాతీయ స్థాయిలో నిర్వహించిన బీచ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొని తృతీయ స్థానం సంపాదించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హేమశ్రీని ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు దుస్సాలువా కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అక్కివరం ఆదర్శ పాఠశాలలో ...

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని అక్కివరం ఆదర్శ పాఠశాలలో శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సంధ్య ఆధ్వర్యంలో తెలుగు భాష మరియు క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్ సంధ్య విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి తెలుగు భాష పట్ల ఉన్న అభివృద్ధిని తాను విశిష్టత గురించి వివరించారు అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు క్రీడల పట్ల దృష్టి సారించాలని భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. విద్యార్థులు ఆటపాటలతో తిరుమలతో ఉల్లాసంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు సిహెచ్ వరలక్ష్మి పి లక్ష్మి నాయుడు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్ వరహాని ప్రజా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యానికేతన్ పాఠశాలలో ...

విశాలాంధ్ర-రాజాం : శుక్రవారం రాజాం శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. కరస్పాండెంట్ గట్టి పాపారావు విద్యార్థులకు తెలుగు భాష ఆవశ్యకత, ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గట్టి పద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు జయంతి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: జనసేనాని పుట్టినరోజు వారోత్సవాల్లో మూడోరోజు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి తెలుగు భాష కోసం నిత్యం పాటుపడే సంఘ సేవకులకు సన్మానం జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వారోత్సవాల్లో భాగంగా తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఉదయం, అక్షరాల దేవాలయం, మహాకవి గురజాడ గృహంలో ఘనంగా విజయనగరం జిల్లా చిరంజీవి యువత, జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి, మహాకవి గురజాడ విగ్రహానికి వచ్చిన పెద్దలంతా పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం తెలుగు భాష కోసం నిత్యం పాటుపడే తెలుగుభాషోద్యమ కారులు, ప్రముఖ రచయితలు చివుకుల శ్రీలక్ష్మి, గురజాడ ప్రసాద్, ఇందిర దంపతులకు, సీనియర్ జర్నలిస్ట్ ఎలిశెట్టి సురేష్ కుమార్, తెలుగు భాషా సేవాసంఘం అధ్యక్షులు, కళాకారులు ఆర్.బి. రామానాయుడు, ప్రముఖ సంఘసేవకులు, నడకసంఘం ఉద్యమ కారులు డాక్టర్ ఎ.ఎస్. ప్రశకాశరావు మాస్టారు, ముళ్లపూడి శుభద్రాదేవి, సంఘసేవకులు మొయిద నారాయణ రావు మాస్టారు కు ముఖ్యఅతిధిగా హాజరైన ప్రముఖ సంఘసేవకులు, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 ఎలక్ట్ గవర్నర్ ఆరికతోట తిరుపతి రావు చేతులు మీదుగా సత్కరించారు. ఈసందర్బంగా ఆరికతోట తిరుపతి రావు మాట్లాడుతూ దేశభాషలందు తెలుగులెస్స అని, అమ్మలాంటి ఖమ్మనైన తెలుగును ప్రతీ తెలుగువాడు కాపాడాలని, అమ్మకే అమ్మ భాష నేర్పిన నిఖార్సు తెలుగువాడు, వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకను తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం మన అదృష్టమని, ఇటువంటి గొప్పదినోత్సవాన్ని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాలను పురస్కరించుకొని చేయటం గొప్ప పరిణామమని జనసేన సేవాదళ్, జిల్లా చిరంజీవి యువత సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీతలు చివుకుల శ్రీ లక్ష్మి, ఎలిశెట్టి సురేష్ కుమార్,డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాస్టారు, ఆర్.బి.రామానాయుడు మాస్టారు మాట్లాడుతూ అపజయం నుండి విజయాలు సాధించిన పవన్ కళ్యాణ్ దేశం మొత్తం తనవైపు చూసేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గా పరిపాలన సాగిస్తున్నారని, పవన్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అభిమానులుగా మీరంతా కృషిచేస్తున్నారని అంటూ జనసైనికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత,జనసేన సేవాదళ్ సభ్యులు గాజులరేగ వాసు,కుందేటి రామకృష్ణ, వారాహి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆధునిక పరిశోధనల అనుసంధానంతో గిరిజన జ్ఞానం మరింత పెరిగే అవకాశం

ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో, భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధన మండలి (ఐసిఎస్ఎస్ఆర్) న్యూఢిల్లీ , సహకారంతో నిర్వహించబడుతున్న రెండు రోజుల జాతీయ స్థాయి జనజాతీయ గౌరవ సదస్సు యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభమైంది. ధర్తి ఆబా గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకొని జరుగుతున్న ఈ సదస్సు "గిరిజన జ్ఞాన వ్యవస్థ: నర్దుబాటు మరియు సమగ్రత" అనే ప్రధాన అంశంపై కొనసాగు తుంది. ఈ సంధర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా తన అధ్యక్ష ప్రసంగంలో మాట్లాడుతూ "సమగ్ర సమాజ నిర్మాణంలో గిరిజనుల పాత్ర అపూర్వమైనదని, గిరిజన జ్ఞాన సంపదను ఆధునిక విద్యా, పరిశోధనలలో అనుసంధానం చేయడం అత్యంత అవసరమని, పేర్కొన్నారు. ప్రధాన అతిథి పద్మశ్రీ చెరువాయల్ రామన్ మాట్లాడుతూ గిరిజన సంప్రదాయ వ్యవసాయ విధానాలు, ప్రకృతితో సఖ్యత, భవిష్యత్ తరాలకు పర్యా వరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలన్నారు. సామాజిక శాస్త్రవేత్త డా. సీత కక్కోత్ , సోషల్ సైన్సెస్ అండ్ హుమ నిటీస్ డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్ర బాబు మాట్లాడుతూ గిరిజనుల సాంప్రదాయ జ్ఞానం అనేది ప్రకృతితో సమన్వయం, సామాజిక సమగ్రత, ఆచార సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక. ఈ జ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధనలతో అనుసం ధానం చేయడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. సదస్సుకు కన్వీనర్ గా సోషల్ వర్క్ విభాగ సహాయ ఆచార్యుడు డా. నాగేశ్.ఎం, వ్యవహరించగా, డా. దివ్య కె., డా. బాలుమూరి వెంకటేశ్వర్లు, డా. ప్రామా చటర్జీ, డా. దేబాంజనా నాగ్, డా. లత సిటియు డీన్ లు, విభాగాధిపతులు, మరియు విద్యార్థులే కాక వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీటీయూ విద్యార్థులు గిరిజన సంప్రదాయ 'ధింసా' నృత్యం ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

నారాయణ పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల నారాయణ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం తెలుగు భాష దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా విద్యార్థులు పాఠశాల సిబ్బంది గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా "గిడుగు రామమూర్తి" వేష దారణలో తెలుగు ఉపాధ్యాయిని, బి. శిరీష ఆధ్వర్యంలో విద్యార్థులు పలకలపై గిడుగు తెలుగు పిడుగు" అని అక్షర గ్రామం లో వ్రాసి "తెలుగును పరిరక్షించుకుందాంఅవి నినదించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పలు సాస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

శ్రీ చలపతి పాఠశాలలో గిడుగు జయంతి

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్ : గిడుగు రామమూర్తి జయంతిని విజయనగరం శ్రీ చలపతి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అచార్యులు ఇప్పిలి గోపాలకృష్ణను ఘనంగా సమ్మానించారు. సన్మానానంతరం ఆయన మాట్లాడుతూగిడుగు వెంకట రామమూర్తి "తెలుగు భాషోద్యమానికి మూల పురుషుడని. బహుభాషా పండితుడు,చరిత్రకారుడు, సంఘసంస్కర్త ,అని ఆయన జయంతిని తెలుగుభాషాదినోత్సవం గా జరుపుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిన బంటుపల్లి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర- మెరకముడిదాం: మండలంలో చినబంటుపల్లి ప్రాథమి కోన్నత పాఠశాలలో హెచ్ఎం ఆల్తి రాంబాబు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే పలు వేషధారులను వేసి అలరించారు. అరంతరం బహుమతి ప్రధానం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురాజు, శంకర్రావు, సూర్యకుమారి, శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త అశ్విని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చుక్కవలసలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : గరివిడి మండలం చుక్కవలస గ్రామంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా శనపతి వారి వీధి యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లొ ఎంతో ఉత్సాహంతో మహిళలు పాల్గొని అందమైన రంగవల్లులతోఅలరించారు. మొదటి బహుమతి విజేతగా శనపతి నీలవేణి చందక ఇందు ప్రసన్నకుమారి నిలిచారు. రెండవ బహుమతి శనపతి లలిత మూడవ బహుమతి అరసవల్లి పావని నాలుగవ బహుమతి శనపతి ఊర్మిళ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంతో శనపతి వారివీధి యువకులంతా ముందుండి నడిపించారు.

మహిళల సాధికారత - సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర.రాజాం: మహిళలను మహారాణులుగానూ, మహాశక్తులుగానూ తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు.రాజాం మార్కెట్ యార్డులో "స్త్రీ శక్తి" విజయోత్సవ సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం నుంచి 5వేల మందికి పైగా మహిళలు పాల్గొని సీఎం చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోండ్రు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు నేడు సూపర్ హిట్ అయ్యాయన్నారు.మహిళలకు సాధికారత మాత్రమే కాదు తిరుగులేని సంక్షేమం కూడా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేస్తున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు,మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు 'పారిశ్రామిక రాయితీలు,వితంతువులకు, ఒంటరి మహిళలకు నెలకు రూ.4,000ల 'ఎన్టీఆర్ భరోసా పింఛన్,మహిళల భద్రతకు 'శక్తి యాప్',వంట ఖర్చు భారం తగ్గించే 'దీపం-2' ఏడాదికి 3 సిలిండర్లు ఉచితం,చదువుకునే ప్రతి బిడ్డకు 'తల్లికి వందనం' ప్రతి బిడ్డకు అందజెయ్యడమే కాకుండా, ప్రతి మహిళకు ప్రయాణ ఖర్చు మిగిలించే 'స్త్రీ శక్తి' ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ మహిళల పక్షపాతిగా చంద్రబాబు నిలుస్తున్నారన్నారు. ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలు చేసుకొని ఎదగాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానం అని,మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం నేడు కలుగుతుందన్నారు.మొత్తం 100 శాతం ఉన్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతం ఉన్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా ప్రయాణం చేసే సౌకర్యం చంద్రబాబు కల్పించారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షల మంది మహిళలు, బాలికలు ఉచితంగా బస్సు ప్రయాణం నేడు చేస్తున్నారన్నారు.అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి కళ్లలాంటివి. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని మాటల్లో చెప్పడం మాత్రమే కాకుండా చేతల్లో చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదన్నారు.మహిళా సాధికారత కోసం భారతదేశంలోనే మొదటిసారిగా మహిళా పార్లమెంటు సదస్సు నిర్వహించిన ఘనత చంద్రబాబు నాయుడు కి మాత్రమే దక్కిందన్నారు. ఒకప్పుడు ఇంటికీ, వంటింటికే పరిమితమైన తెలుగు మహిళలను ప్రగతి బాట పట్టించి.దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వాములను చేయడమే కాకుండా.మహిళల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి కూడా ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిన నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే కోండ్రు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు,గురవాణ నారాయణ రావు, సుమల వెంకట మన్మధరావు, కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు,లచ్చుభుక్త కృష్ణమూర్తి,టంకాల కన్నం నాయుడు , గణపతి,ఎం శ్రీను, విజయనగరం పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు మంతిన ఉషారాణి, ఉత్తరావెల్లి భవానీ,రాజాం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రౌతు వెంకటమ్మ.రేగిడి మండల మహిళా సమక్య అధ్యక్షురాలు పల్లి జ్యోతి, వంగర మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెవర రామలక్ష్మి. బత్తిన శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డివిజన్లలో వయోవృద్ధులకు పరిష్కార వేదిక : కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: వయో వృద్ధులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసముందని అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి ఆర్ అందేద్కర్ అధికారులను ఆదేశించారు . జిల్లా స్థాయి వయోవృద్ధుల కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోభారం తో ఉన్న వారి కనీస అవసరాలైన నివాసం, ఆహారం, దుస్తులు, మందులు సమకూర్చే ఏర్పాట్లు చేయాలని హితవుపలికారు. ప్రభుత్వ ఆదేశములు ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు వయోజనుల అవరాసరాలకు కోసం కొత్త కమిటీ ఏర్పాటు అవసమై ఉన్నందున ఈ సంవత్సరం చివరి త్రైమాసిక కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. ఈసందర్భంగా విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధులు మరియు హిజ్రాల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కమిటీ ఉద్దేశ్యాన్ని వివరిస్తూ ఇప్పటివరకు జిల్లా లో వయోవృద్ధుల సమస్యల మీద,పోషణా చట్టం మీద 23 అర్జీలు వచ్చాయని వివరించారు. జిల్లా లో ఇప్పటివరకు వయోవృద్ధులకు గత ఏప్రియల్ నెల నుండి ఇప్పటివరకు 11 వేల గుర్తింపు కార్డులు జారీ చేసి రాష్ట్రం లో ప్రథమ స్థాయి లో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. నగరపాలక సంస్థ ప్రాంతాల్లో వయోవృద్ధుల చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు, పోస్టర్లు రూపం లో ప్రజలకు విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.అదేవిధంగా వయోవృద్ధుల సంక్షేమ సంఘం భవనం, ఫిజియోథెరపీ సెంటర్ కొరకు అనువైన ప్రాంతాన్ని గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా రెవిన్యూ అధికారి కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్, డి ఎస్ పి వీరకుమార్, విభిన్న ప్రతిభావంతుల అసిస్టెంట్ డైరెక్టర్ ఆశయ్య, పథక సంచాలకులు డి ఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ జీవన రాణి, వయో వృద్ధుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తెలుగుభాషకు పునర్జీవనం ఎప్పుడు..?

విశాలాంధ్ర-భోగాపురం: తెలుగు భాషా దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్న తరుణంలోనే మన హృదయాల్లో ఒక ప్రశ్న మ్రోగుతోంది - "మన తెలుగు భాషకు పూర్వ వైభవం ఎప్పుడు వస్తుంది..?" ఒకప్పుడు తెలుగుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గౌరవం అనన్యం. కన్నడ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు "దేశభాషలందు తెలుగు లెస్స" అని పద్యంలో పలికితే, తెలుగువారు గర్వంగా తలెత్తుకున్నారు. తమిళ మహాకవి సుబ్రహ్మణ్య భారతి "సుందర తెలుగు" అని ప్రశంసిస్తే ఆనందంతో మురిసిపోయారు. ఆంగ్ల పండితుడు సి.పి. బ్రౌన్ "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని పిలిచినప్పుడు హర్షధ్వానాలు వెలువడ్డాయి. తెలుగు భాష కేవలం ఒక సంభాషణా సాధనం మాత్రమే కాదు %-% అది సంస్కృతి, సాహిత్యం, చరిత్ర, పరంపర అన్నీ కలిపిన మహాసముద్రం. మన దేశస్థులు మాట్లాడే భాషల్లో తెలుగు రెండవ స్థానంలో నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పదిహేను కోట్లమంది మాట్లాడే భాష ఇది. అయినప్పటికీ నేటి వాస్తవ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి.

క్షీణిస్తున్న వైభవం

ఆధునిక యుగంలో ఇంగ్లీష్, హిందీ భాషల ప్రాబల్యం పెరుగుతుండటంతో తెలుగు వెనుకబడిపోతోంది. పాఠశాల స్థాయి నుండి ఉన్నత విద్య వరకు తెలుగు పాఠ్యాంశాలపై ఆసక్తి తగ్గిపోతోంది. తెలుగు లిపి క్రమంగా కనుమరుగైపోతూ, కేవలం సంచార భాషగా మిగిలిపోవడమనే ప్రమాదం తలెత్తుతోంది. సాహితీవేత్తలు, భాషావేత్తలు, భాషాభిమానులు అక్షర సేద్యం చేస్తూనే ఉన్నా %-% అది సరిపోదు. ఒక భాషను కాపాడేది కేవలం భావోద్వేగం కాదు, తెలుగు భాషను బ్రతికుంచుకోవడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. ఉన్నత విద్య వరకు తెలుగును తప్పనిసరి చేయాలి. తెలుగు అకాడమీలకు జీవం పోసి సాహిత్యకారులకు అండగా నిలవాలి.అధికార భాషా సంఘాన్ని పునరుద్ధరించి, కార్యాలయాల స్థాయిలో తెలుగు వాడకాన్ని విస్తరించాలి. తెలుగు నేర్చుకుంటే ఉద్యోగం ఉచితం" అనే భరోసా ఇచ్చి యువతను ప్రోత్సహించాలి. డిజిటల్ యుగానికి అనుగుణంగా తెలుగు సాంకేతిక వనరులను అభివృద్ధి చేయాలి. భవిష్యత్తు తరాల కోసం తెలుగును కాపాడటం ఒక్కో వ్యక్తి కర్తవ్యమే కానీ, అది ప్రభుత్వానికి మరింత పెద్ద బాధ్యత. భాష మృతభాష కాకుండా బతికేది ఆదేశాలు, అమలు, విధానాల ద్వారానే. తెలుగుని వెలిగించడం అనేది ఒక్క తెలుగువాడి గర్వకారణం మాత్రమే కాదు %-% తరతరాలకు ఇచ్చే వారసత్వం. మనం నేడు తీసుకునే నిర్ణయాలపై రేపటి తెలుగు భవిష్యత్తు ఆధారపడి ఉంది. తెలుగు భాష మళ్లీ తన పూర్వ వైభవాన్ని పొందడం కోసం అందరం శ్రమించాలి.

అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా పలు దేవాలయల్లో ప్రత్యేక పూజలు అక్కినేని అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కింగ్ నాగార్జున 66 వ జన్మదిన సందర్భంగా పైడితల్లి అమ్మవారి ఆలయంలో అన్నదాన టోకెన్, స్థానిక ఎన్ సి ఎస్ థియేటర్ ఎదురుగా ఉన్న వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అక్కినేని అభిమానులు కంటుభుక్త దుర్గాప్రసాద్, కృష్ణ, దారావెంకట్, శేఖర్ ఐస్ పాల్గొన్నారు

పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల కఠిన కారాగార శిక్ష, జరిమాన...

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా మహిళా పోలీసు స్టేషనులో 2024 సం.లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు పట్టణంలో హుకుంపేటకు చెందిన పెంకి వివేక్ (25 సం.లు) అనే వ్యక్తికి విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.4,000/- లు జరిమానా విధిస్తూ ఆగస్టు 29న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా పట్టణం హుకుంపేటకు చెందిన పెంకి వివేక్ (25 సం.లు) అనే వ్యక్తికి విజయనగరం పట్టణంకు చెందిన మైనరు బాలిక (14 సం.లు) మరియు ఆమె తల్లిదండ్రులు అంబటిసత్రం వద్దగల చర్చికి వెళ్ళే సమయంలో పరిచయం అయ్యారు. మైనరు బాలిక ఆరోగ్యం తరుచూ బాగుండక పోవడంతో నిందితుడువారింటికి వెళ్ళి, సహాయపడేవాడన్నారు. ఈ క్రమంలో మైనరు బాలిక తల్లిదండ్రులను నిందితుడు పెంకి వివేక్ పూర్తిగా నమ్మించి, మైనరు బాలికను ఒంటరిగా కొద్ది రోజులు వేరేగా ఉంచితే, ఆమె ఆరోగ్యం కుదుట పడుతుందని నమ్మించారన్నారు. ఒక పథకం ప్రకారం మైనరు బాలికను అంబటివలసలో ఒక ఇల్లు తీసి పెట్టి, మైనరు బాలిక ఆరోగ్యం పట్లశ్రద్ధ చూపుతున్నట్లుగా నిందితుడు పెంకి వివేక్ అందరిని నమ్మించి, ఆమెను లోబర్చుకొని, ఆమెను శారీరకంగాఅనుభవించి, కొన్ని వీడియోలు, ఫోటోలు తీసి, మైనరు బాలికను భయపెట్టేవారన్నారు. విషయం మైనరు బాలిక తల్లికి తెలిసి విజయనగరం మహిళా పిఎస్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ ఎస్.పద్మావతి నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తును అప్పటి మహిళా పిఎస్ ఇన్చార్జ్ డిఎస్పీ డి.విశ్వనాథ్ చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించి, నిందితుడిపై అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. కేసు నమోదైన సంవత్సరన్నర కాలంలోనే ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో ప్రస్తుత డిఎస్పీ ఆర్.గోవిందరావు చర్యలు చేపట్టారన్నారు. న్యాయస్థానంలో నిందితుడు పెంకి వివేక్ (25 సం.లు)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగారం మరియు రూ.4,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షల మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుల తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజానారావు వాదనలు వినిపించగా, డీఎస్పీ ఆర్.గోవిందరావు పర్యవేక్షణలో సి.ఎం.ఎస్. హెచ్సీ సిహెచ్.రామకృష్ణ, మహిళా పీఎస్ హెచ్సీ కే.అప్పల నాయుడు, మహిళా పిఎస్ కోర్టు కానిస్టేబులు సూరవు నాయుడు సాక్షులను బ్రీఫ్ చేసి, సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టిన జుడిషియల్, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

చురుగ్గా పీకేఆర్ పురం - గదబవలస తారు రోడ్డు పనులు

రూ.2.65కోట్లు పిఎం జన్ మన్ నిధులు

గ్రామస్తుల హర్షం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని పెద కృష్ణరాజపురం నుండి గదబవలస వరకు ప్రధానమంత్రి జన్ మన్ గ్రామ సడక్ యోజన నిధులతో తారు రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి.రోడ్డు పొడవు సుమారు 2.90 కిలోమీటర్ల మేర ప్రధానమంత్రి జన్ మన్ గ్రామ సడక్ యోజన నిధుల రూ.2.65 కోట్లతో చేపట్టబోయే ఈ పనులను కార్యనిర్వహక ఇంజనీరు పంచాయతీరాజ్ (పిఐయు) పర్యవేక్షణలో సివిల్ కాంట్రాక్టర్ ఏకెవీఆర్ ఇన్ఫ్రా స్పెషల్ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో రోడ్డు పనులను నిర్వహిస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణం పనుల్లో భాగంగా రోడ్డు వెడల్పు చేయుటకు మట్టి పని, గ్రాన్యూలర్ సబ్ బేస్ పని,వేట్ మిక్స్ మేకడం పని, షోల్డర్స్ రెండు వైపులాపని,అలాగే 200 మిల్లీమీటర్ల తారు రోడ్డు పనులు నిర్వహించడంజరుగుతుందన్నారు.అలాగే 10 కల్వర్టులతోపాటు 2.70 కిలోమీటర్ల తారు రోడ్డుతో కలిపి 2.90 కిలోమీటర్లు రోడ్డు పనులు నిర్వహించడం జరుగుతుందని ఈ పనులను సంబంధిత ఇంజనీర్ల పర్యవేక్షణలో చేపట్టడం జరుగుతుందని పి.ఐ.యు ఏఈ మానస తెలిపారు.అలాగే పనులు పూర్తయిన తరువాత ఐదేళ్లపాటు కాంట్రాక్టర్ తారు రోడ్డు మరమ్మత్తులు నిర్వహణ పనులు చేయవలసి ఉంటుందని అన్నారు.అలాగే ఈ రోడ్డు పనులు పూర్తయినట్టు అయితే పీకేఆర్ పురం గదబవలస ప్రజలకు అవస్థలు తీరుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్ల మీద ఉన్న పశువుల తరలింపుకు చర్యలు తీసుకున్న మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-రాజాం: రాజాం మెయిన్ రోడ్డులో తీవ్రమైన సమస్యగా ఉన్న పశువుల బెడద నివారణకు మున్సిపల్ కమీషనర్ జె.రామప్పల నాయుడు ప్రత్యేకచర్యలు తీసుకున్నారు. గురువారం అర్ధరాత్రి రోడ్లపై ఉన్న పశువులన్నింటినీ బొబ్బిలి రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంక్ వద్దకు సిబ్బంది సహకారంతో తరలించారు.రాజాం మెయిన్ రోడ్డుపై పలు కూడళ్ల వద్ద ప్రతిరోజు పశువులు గుంపులు గుంపులుగా తిష్ట వేసి ఉంటున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. రాత్రివేళల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. వీటి వలన రాత్రి వేళల్లో కూడా పలు ప్రమాదాలు జరుగుచున్నవి. సమస్యను గుర్తించిన కమీషనర్ 'పశువుల సమస్య' పరిష్కారంపై ప్రత్యేక ఆలోచన చేసారు. శానిటరీ ఇనెస్పెక్టర్ చేగొండి ప్రసాద్ తో సమావేశం నిర్వహించారు.బొబ్బిలి రోడ్డులో ఉన్న మున్సిపల్ వాటర్ ట్యాంక్ వద్దకు తరలించాలని నిర్ణయించారు. పశువులకు ఆహారం సమస్య తలెత్తకుండా మానవత సంస్థ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్ తో సంప్రదించి ముందస్తు చర్యగా మేతకి గడ్డి ఏర్పాటు చేయించారు.ఈ విధంగా అందరి సమన్వయంతో రోడ్డమీద ఉన్న పశువులను వాటర్ ట్యాంక్ వద్దకు తరలించారు.వారం రోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఇక మీదట పశువులను రోడ్లమీదకు వదిలితే యజమానులపై చర్యలు తీసుకుంటామని కమీషనర్ రామప్పలనాయుడు తెలిపారు.

రాజుల గుమ్మడ లో రైతుమిత్ర గ్రూపునకు వ్యవసాయ డ్రోన్లు



విశాలాంధ్ర-వంగర: మండలంలోని రాజుల గుమ్మడ గ్రామంలో ఓం గణపతి రైతు మిత్ర గ్రూపునకు వ్యవసాయ డ్రోన్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి తట్టి కొటకన్నబాబు మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా పురుగుమందుల పిచికారీ చేయవచ్చని ఒక ఎకరానికి ఏడు నుంచి పది నిమిషాల్లో పిచికారి పూర్తవుతుందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాల్లో పిచికారి చేయడం పూర్తవుతుందని తెలియజేశారు. వ్యవసాయ అధికారి కన్నబాబు, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ నరేష్, డ్రాగో కంపెనీ ప్రతినిధి సాయి, వివి ఏ సుకన్య గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశంలో గిరిజన మహిళ ప్రసవం

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం గోపాల రాయుడుపేట పంచాయతీ పరిధిలో అక్కెన వలస గ్రామానికి చెందిన గిరిజన మహిళ దుప్పాటి పార్వతి గర్భిణీ రొంపల్లి వలసలో పామాయిల్ తోటలో పనులు చేసుకుంటే జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం తన పెద్ద కూతురిని తీసుకొని ఆటోలో బొబ్బిలి వస్తుండగా మార్గమధ్యంలో బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రాగానే గర్భిణీ పార్వతికి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మండల అభివృద్ధి కార్యాలయం బహిరంగ ప్రదేశంలో గిరిజన మహిళ ఏడవ కాన్పు పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. స్థానిక విలేకరుల సమాచారం మేరకు 108లో సిబ్బంది గేదెల వేణు గోపాల నాయుడు తల్లి బిడ్డకు వైద్య సహాయం అందించి బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికి మహిళలను తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గేదెల శశి భూషణరావు గిరిజన మహిళకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి పూర్తిస్థాయిలో వైద్య సహాయం అందించారు.

దళితుల ఐక్యతపై కుట్ర

డాక్టర్ ఆర్.ఎస్.రత్నకుమార్

విశాలాంధ్ర-రాజాం: స్థానిక ప్రెస్క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రత్నకుమార్ మాట్లాడుతూ ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు. మన మోడీ సాబ్, నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే లబ్ధి జరుగుతోంది, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ ....? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు....? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, చంద్రబాబు మాల సామాజిక వర్గం పై ప్రగతించుకుంటే, మాలల హెూల్సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్లు లబ్ధి పొందిన మాల ఉద్యోగులారా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేబారకు రామప్పదు, జరజాన నీలయ్య, బోనాపు తవిటయ్య, జి.సూర్యనారాయణ, బి.తిరుపతి రావు, టి.మోహన్, కె. అన్నారావు కొప్పుల ప్రేమ్ బాబు కూసి కొండబాబు నెల్లి సూరిబాబు, యెనుముల సత్తిబాబు, తనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

హాకీ విజేత, క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు ఘన నివాళులు

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి శ్రీరాం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు హాకీ విజేత, క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయురాలు మానా ప్రగడ సాహితీ మాతృ భాష ప్రాధాన్యతను వివరిస్తూ, మన మాతృ భాష మన సంస్కృతి, ఆచారాలకు, సాంప్రదాయలకు ప్రతిబింబమని తెలియజేసి విద్యార్థులను ప్రేరేపించారు. వివిధ కవితా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వీఉదయ్ కుమార్ క్రీడలు ప్రాముఖ్యత ను వివరించి, వివిధ ఆటలు క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీ. నిర్మల మాట్లాడుతా మాతృ భాష మన ఆత్మ గౌరవానికి ప్రతీక అయితే క్రీడలు -మానసిక వికాసానికి దారితీస్తాయని తెలిపారు. మాతృ భాష తో పాటు క్రీడలు కూడా విద్యార్థుల లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మరియు సృజనాత్మకత పెంపొందుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం

- సైబర్ నేరాలు, ఆన్లైన్లో మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-బొబ్బిలి : జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపమని గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితుల ఆస్తులు సీజ్ చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేశామని జిల్లాలో గంజాయి కేసుల్లో పట్టుబడిన నలుగురు నిందితుల నుండి సుమారు 5 కోట్లు విలువైన ఆస్తులను సీట్ చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేశామని సైబర్ నేరాలు ఆన్లైన్లో రుణాలు, షేర్ పెట్టుబడులు మోసాలు పై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ముందుగా జిల్లా ఎస్పీ పోలీసు వందనం స్వీకరించి స్టేషన్ నుండి నేరుగా పాత పోలీస్ స్టేషన్లో పదుల సంఖ్యలో ఉన్న మోటార్ సైకిల్ ను పరిశీలన చేశారు. వివిధ కేసుల్లో పోలీసులు కేసులు నమోదు చేసిన వాహనాలను కేసులు పై పట్టణ సీఐ సతీష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మోటార్ వాహనాలకు సంబంధించి కోర్టులో కేసులు పెండింగ్లో ఉన్నాయని జిల్లా ఎస్పీకి సీఐ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ పట్టణ పోలీస్ స్టేషన్ రెండో ఫ్లోర్ లో ఉన్న రికార్డు రూములను, కంప్యూటర్ రూములను పరిశీలన చేసి కంప్యూటర్ సిస్టములను ఆన్ చేసి జిల్లా ఎస్పీ స్వయంగా పలికేశులు వివరాలను పలు యాప్ లను పరిశీలన చేశారు. అనంతరం పట్న పోలీస్ స్టేషన్ లో స్థానిక విలేకరులతో విలేకరుల సమావేశం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్లో సందర్శించినట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా పైన ఉక్కు పాదం మోపెమని గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులో ఆస్తులను జప్తి చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేశామని తెలిపారు. ప్రధానంగా ఆన్లైన్లో రుణాలు ఇస్తామని, అధిక లాభాలు వస్తాయని షేర్ లో పెట్టుబడి పెట్టాలని కొంతమంది మోసగాళ్లు ఆన్లైన్లో ప్రజలను మోసాలు చేస్తున్నారని రుణాలు ఇప్పిస్తామని, ప్రజల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నేరాలు కొంత తగ్గుముఖం పట్టాయని తెలిపారు. నేరాలు అదుపుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది కొరత ఉందని మరో రెండు మూడు నెలల్లో కొత్త సిబ్బంది విధుల్లో చేరుతారని తెలిపారు. పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో డీఎస్పీ భవ్య రెడ్డి, పట్టణ సీఐ సతీష్ కుమార్, గ్రామీణ సీఐ నారాయణరావు, ఎస్సైలు ఆర్ రమేష్, జ్ఞాన ప్రసాద్, పాల్గొన్నారు.

ఫోర్ట్ సిటి పాఠశాలలో తెలుగు భాషా, క్రీడాదినోత్సవం

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్ : ఫోర్ట్ సిటీ పాఠశాలలో గిడుగు వేంకట రామమూర్తి జన్మదినం సందర్భంగా తెలుగు భాషా, ధ్యాన్. చంద్ జన్మదినం సందర్భంగా క్రీడాదినోత్స వాలను నిర్వహించారు ఈనెల 23 నుండి 29 వరకు. తెలుగు భాషా వారత్సవాలు జరిగాయి. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, పాటలు వేషాధారణ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అంద జేశారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కూడా బహుమతులను అందజేశారు. విద్యా ,క్రీడలు గురించి చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కె.ఎ.పి. రాజు (శివ) తెలుగు భాష, గొప్పతనం గురించి , క్రీడల యొక్క ప్రయో జనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి , ప్రిన్సిపల్ డాక్టర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు అశోక్ ,నీలిమ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయులను మరియు వ్యాయామోపాధ్యాయులను అభినందించారు.

ముట్నూరి కి ఘన సత్కారం

ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



విశాలాంధ్ర-బొబ్బిలి : విజయనగరం జిల్లాలో పనిచేస్తున్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు అన్నారు.శుక్రవారం ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో లివిజయనగరం జిల్లా ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షునిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,పెంట ప్రధానోపాధ్యాయులు ముట్నూరు వేణు గోపాల రావు మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఏ పి టి ఎఫ్ శ్రేణులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ముట్నూరు వేణు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు నాపై నమ్మకంతో మూడవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నారని వారినమ్మకాని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎపిటీఎఫ్ సభ్యులు చిన్నారావు,మూఢర్ల శ్రీని వాసరావు, కృష్ణ మోహన్ అర్ ఎన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.